# బతుకమ్మ

29 సెప్టెంబర్ 2024


## లోపలి కమ్మల్లో..


కవర్ స్టోరీ



**లోగుట్టు సైన్సుకు ఎరుక**

మంచు మనిషి ఎలా జీవించాడు? రోమన్ కట్టడాలు అంత పటిష్ఠంగా ఎందుకు ఉంటాయి? మమ్మీలను భద్రపరచటానికి ఈజిప్షియన్లు ఏం చేసేవాళ్లు ఇలాంటి కుతూహలాన్ని రేకెత్తించే ప్రశ్నలకు నేటి సైన్స్ పకడ్బందీగా సమాధానాలు రాబడుతున్నది.

8



7 నయా మాల్



15 కొత్త ఇంటికి యాంటిక్ స్వాగతం!

16 కథ..

24 జాయ సేనాపతి..



31 కార్వాన్ కబుర్లు


ఆత్మీయ వాక్యం

## మెదళ్లను సమాచారంతో నింపొద్దు



**మీరు** గులాబి అందాన్ని అనుభూతి చెందుతున్నారని నమ్ముతూండవచ్చు గాక, కానీ అది వాస్తవం కాదు. అది తప్పు. మీరు ఊరికే చూడండి, ఎదిగిన వ్యక్తులకంటే చిన్న పిల్లలు విషయాలపట్ల, వస్తువుల పట్ల గాఢానుభూతిని కలిగి ఉంటారు. ఎందుకంటే వారికి వాటి గురించి తెలియదు. వారిలో ఇంకా అభిప్రాయాలను చొప్పించలేదు. గులాబి నిజంగా అందంగా ఉంటే, అప్పుడే అది అందంగా ఉంటుంది. అన్ని గులాబీలు అందంగా ఉండవు. పిల్లలు విషయాలకు దగ్గరగా వస్తారు. వారి కళ్ళు తాజాగా ఉంటాయి. వారు ఉన్నది ఉన్నట్లుగా చూస్తారు. ఎందుకంటే వారికి విషయాలను మరోలా చూడటం ఎలాగో తెలియదు.

కానీ మనం వారిని త్వరగా ఎదగడానికి తొందర చేస్తాం. తొందరగా పెద్ద వాళ్ళయిపోవాలి. మనం వారి మనస్సులను జ్ఞానంతో, సమాచారంతో నింపుతున్నాం. సైకాలజిస్టులు తాజాగా కనుక్కున్న విషయం ఏమంటే, ''పిల్లలు యూనివర్సిటీని వదిలేటప్పుడు వారి తెలివితేటలకంటే వారు స్కూల్లో చేరేముందు వారి తెలివితేటలు ఎక్కువగా ఉంటాయి!'' అని. ఈ మధ్యనే కనుక్కున్న విషయం ఇది. పిల్లలు మొదటి తరగతిలో ఉన్నప్పుడు వారు చాలా తెలివైన వారుగా ఉంటారు. ఒక్కొక్క తరగతీ పెరుగుతూ పోతూ ఉంటే వారి మెదడు సమాచారంతో నిండుతూ ఉంటే, వారు ఒక్కొక్క మెట్టే... తెలివి తక్కువగా తయారవుతూ ఉంటారు.

వారు యువకులయ్యేనాటికి వారు డాక్టర్లుగా, ఉన్నత విద్యాధికులుగా అయ్యేనాటికి, వారి పని అయిపోతుంది. వారు ఒక డాక్టర్స్ డిగ్రీతో, పిహెచ్.డి.తో వెనక్కు వచ్చేటప్పుడు, వారు వారి తెలివితేటలను ఏ యూనివర్సిటీలోనో వదిలివచ్చి ఉంటారు. వారు మృతప్రాయులు. జ్ఞానంతో నింపబడి ఉంటారు. కానీ, ఈ జ్ఞానం అంతా కేవలం తప్పు. ప్రతి విషయానికీ సంబంధించి ముందుగానే ఏర్పరచుకున్న అభిప్రాయాలు. వారిప్పుడు విషయాలను నేరుగా అనుభూతి చెందరు. వారు సజీవ వ్యక్తులను నేరుగా తెలుసుకోలేరు. వారు స్పష్టంగా జీవించలేరు. ప్రతిదీ పదబంధం అవుతుంది. ప్రతిదీ సమాచారం, మాటల గారడీ. అది ఇప్పుడు నిజం కాదు, అది మెదడుతో పనిచేయడం అవుతుంది.

**• యోగా (మనసులేని మార్గం) ఓషో రచన నుంచి**


ఈ సంచికపై మీ అభిప్రాయాలను మాకు తెలియజేయండి.

పోస్టు ద్వారా

**బతుకమ్మ, నమస్తే తెలంగాణ, 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.**

ఈ-మెయిల్ : sunmag@ntnews.com